# కేంద్రప్రభుత్వపు స్కిల్ ఇండియాకు మద్దతు పలికిన జాగ్వార్

## ప్రతి ఏటా 400 మంది ఫ్లంబర్లకు శిక్షణ

**వాణిజ్యవిభాగం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

విజయవాడలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలామ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అత్యంత ప్రభావిత ఫ్లంబర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామనిభారత దేశంతోపాటు 30కి పైగా దేశాలలో స్నానాల గదిలోని ఉపకరణాల తయారీలో అగ్రగామిగా కొనసాగుతున్న జాగ్వార్ గ్రూప్ ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్కిల్ ఇండియాకార్యక్రమానికి అనుగుణంగా కుదుర్చుకున్న భాగస్వామ్యంలో భాగంగా కార్మికులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారతను కల్పించేందుకు దృష్టి సారించనున్నారు. ఈ సందర్భంలో జాగ్వార్ గ్రూప్ ప్రమోటర్ అండ్ డైరెక్టర్ రాజేష్ మెహ్రా మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలామ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌తో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకోవటం మాకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చే కార్యక్రమాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కీలక ప్రాధాన్యత కల్గి ఉంది.మేము ప్రస్తుతం తీసుకున్న నిర్ణయంతో ఫ్లంబర్లకు శిక్షణ ఇవ్వడానికి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దృష్టికోణాన్ని కల్గి ఉన్నామని రాజేష్‌మెహ్రా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జాగ్వార్ గ్రూప్ 100 మంది ఫ్లంబర్ల బృందానికి మూడు నెలలపాటుశిక్షణ ఇవ్వనుంది. శిక్షణను పొందుతున్న ప్రతి అభ్యర్థికి నిపుణులైన ఫ్లంబర్ సహాకారంతో గ్రౌండ్ టీచింగ్ మరియు ఉపకరణాలతో పనిచేసేందుకు అనువైనసందర్భాలను కల్పిస్తామని రాజేష్‌మెహ్రా తెలిపారు.